క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

వేములపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో పదో తరగతిలో బయాలజీ, ఇంటర్‌లో జువాలజీ సబ్జెక్టులలో ఆంగ్ల మీడియంలో బోధించడానికి అర్హులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రిన్సిపాల్ మంజువాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23లోపు ఆసక్తిగల వారు పాఠశాలలో దరఖాస్తు చేసుకొని డెమో క్లాస్ ఇవ్వాలన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి విరాళం



చింతపల్లి సర్పంచ్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

చింతపల్లి : మండల కేంద్రంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ దేవాలయ నిర్మాణానికి చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెయ్యి గజాల భూమిని స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి కేటాయించడంతో బంజార సంఘం నాయకులు ఆయన్ను శనివారం పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాశయ్య, సర్పంచ్ బాల్‌సింగ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలి

త్రిపురారం : ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సామ సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలో సర్దుబాటు విషయంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను పాటించకుండా ఇతర మండలాలకు, ఇతర పాఠశాలలకు అక్రమ డిప్యూటేషన్లు ఇచ్చారని ఆరోపించారు. ఇలాంటి అక్రమ సర్దుబాట్లను వెంటనే రద్దు చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. కార్యక్రమంలో శంకర్, కమల, శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి



అభివాదం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానం రద్దు కోసం విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలపై ఎవరైన మాట్లాడితే దేశద్రోహులుగా చిత్రీకరించి జైలుకు పంపుతున్నారన్నారు అనంతరం మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పుట్టగోపి, రమావత్ రంగాలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కొర్ర శంకర్ నాయక్, వేములకొండ పుల్లయ్య, జటావత్ రవి, విజయభాయ్, శ్రీను, న వీన్, గోపి, రంగా పాల్గొన్నారు.

జాబ్ మేళాను విజయవంతం చేయాలి

హాలియా : ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో నిర్వహించనున్న జాబ్ మేళాలో నియోజకవర్గ నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా విద్యార్థులతో కలిసి జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. హాలియా పట్టణంలోని ఎంసీఎం డిగ్రీ కళాశాల, త్రివేణి ఒకేషనల్ కాలేజ్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించే జాబ్ మేళాలో అమెజాన్ వేర్ హౌస్, డెలివరీ డాట్ కామ్ కంపెనీలు పాలొంటున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నాగార్జున సాగర్ నియోజకవర్గ నిరుద్యోగ, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుతదితరులు ఉన్నారు.

యాదవ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ : ఈనెల 25న నాగోల్‌లో నిర్వహించనున్న యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బాలరాజు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని మద్దెలమ్మ దేవాలయ ఆవరణలో యుద్ధభేరికి సంబంధించి పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన యాదవులకు సీట్లు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్‌యాదవ్, అల్లి వేణు, మామిడి దుర్గాప్రసాద్, ఎల్వీ యాదవ్, మాడెం రాములు, నేతాళ్ల నరసింహ, మట్టిపల్లి యాదయ్య, నేతాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి అన్నారు. శనివారం ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడారు. ఎన్ఎస్పీ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన 5కే రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. అనంతరం రన్‌లో ముందున్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారయణ, ఎస్ఐ లు నర్సింహులు, శ్రీనునాయక్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, జితేందర్‌రెడ్డి, జానయ్య, సంగీత, ఎంఈఓ బాలాజీనాయక్ పాల్గొన్నారు.

నిడమనూరు : ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాయబ్ తహసీల్దార్ రషీద్, ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కోసం శనివారం మండల కేంద్రంలో 5కే రన్ నిర్వహించారు. అనంతరం 5కే రన్‌లో ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థులు జయదీప్, లక్ష్మణ్‌లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రీషద్, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, నియోజక వర్గంలోని మండలాల తహసీల్దార్‌లు, న్యాయవాది ఉన్నం చిన వీరయ్య, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.



దేవరకొండ : 5కే రన్ ప్రారంభిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు



మిర్యాలగూడ అర్బన్ : బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి



నిడమనూరు : 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు

దేవరకొండ : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. శనివారం పట్టణంలోని డిండి చౌరస్తా నుండి పోలీస్‌స్టేషన్ వరకు నిర్వహించిన 5కే రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిదన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఓటు హక్కు వినియోగంపై ఆయన అవగాహన కల్పించారు. తహసీల్దార్ సంతోష్‌కిరణ్, సీఐ నాగభూషణరావు, కమిషనర్ వెంకటయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వీటీ, ముబీన్, ప్రసన్న, అయ్యూబ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

హాలియా : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బైరెడ్డి కిషన్‌రెడ్డి, నర్సిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, మధుసూధనాచారి, మారోజు కిరణ్, పులి రాంబాబుతో పాటు మరి కొందరు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సమ ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, త్రిపురారం మండల అధ్యక్షుడు బహునూతల నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, నాయకులు బైరం కృష్ణ, ఇండ్ల నాగరాజు, బాబుసాయిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మిర్యాలగూడ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దిన్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆరోస్ మీర్జా, నాయకులు దాసరి రవి, షేక్ ఇమ్రాన్, షేక్ సికిందర్, కుక్కల సురేష్, అబ్దుల్లా, సతీష్, సురేష్, చంటి, అశోక్, కిషన్‌నాయక్, బాలాజీ, పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



తిరుమలగిరి : మాట్లాడుతున్న రాజు నాయక్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చట్టరీత్యా చర్యలు తీసుకోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రాజు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా మండలంలోని యల్లాపురతండాలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితురాలికి నష్టపరిహారంగా రూ. 50లక్షలు, డుబల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియడల గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రంగ, మత్రు, శంకర్, ముని, వెంకట్రాం, కృష్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎల్‌బీ నగర్ పోలీసులను విధులను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ధనావత్ సిద్దునాయక్ మాట్లాడుతూ సమాజాన్ని రక్షించాల్సిన రక్షక భటులే ఇటువంటి చర్యలకు పాల్పడటం దురదృష్టకరంగా ఉందన్నారు. ఈ విషయంపై మానవ హక్కుల కమిషన్‌తో పాటు ఎస్టీ కమిషన్‌ను కూడా కలిసి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రవినాయక్, లిట్టునాయక్, మహేష్‌నాయక్, అవినాష్‌నాయక్, కిషన్‌నాయక్, శివనాయక్, కిరణ్‌నాయక్, రవినాయక్, తరుణ్‌నాయక్, బీసి సంఘం నాయకుడు సురేష్ యాదవ్ తదితరులున్నారు.

ఆర్మీ జవాన్లకు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 'మేరీ మా మేరా దేశ్' కార్యక్రమం సందర్భంగా ఆర్మీ జవాన్లను మున్సిపల్ చైర్మన్ భార్గవ్ శనివారం సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మీద ఉన్న ప్రేమతో అనేక మంది జవాన్లు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాలను కూడా సైతం లెక్క చేయకుండా ప్రజలకు ఎంతో సేవలను అందిస్తున్నారన్నారు. అదే విధంగా ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య, పర్యావరణ ఇంజనీరు శ్వేతారెడ్డి, మెప్మా సీఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఆర్మీ జవాన్లను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

హాలియా : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఉమ్మడి అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు నడ్డి మల్లేష్‌యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ మండల ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, నాగరాజు, సర్దార్‌నాయక్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి లింగాల సైదులు, కార్యదర్శులు, ఉమ్మడి అనుముల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తదితరులు ఉన్నారు.

దేవరకొండ : దేవరకొండ ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐబీ వద్ద ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమడం జయరాములు, జిల్లా కోశాధికారి నీలా సంజీవ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, ఫొటో గ్రాఫర్లు సలీం, రాజశేఖర్, పగిడిమర్రి శివ, మణిదీప్, జగదీష్, సందీప్, కొండల్ జోత్స్న పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం మిర్యాలగూడ డివిజన్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని వెంకీ ఫొటో స్టూడియో వద్ద ఆ సంఘం అధ్యక్షుడు సిరిమల్లే వెంకన్న అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, కోశాధికారి బంటు నాని, ఉపాధ్యక్షులు సంతోష్‌రెడ్డి, నాగార్జున, అధికార ప్రతినిధి కొత్తపల్లి సైదులు, నాయకులు రవి, మధు, మర్రి ఎలియాస్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనువాస్, వెంకన్న, గంధం నాగరాజు, కిరణ్, నగేష్, పాండు ప్రవీణ్, పాల్గొన్నారు.



చింతపల్లి : డాగురే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



మిర్యాలగూడ టౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న వెంకన్న



హాలియాలో..

త్రిపురారం : ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రిపురారం ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫొటోగ్రాఫరంల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లం సైదులు, త్రిపురారం మండల అధ్యక్షుడు బచ్చలకూరి వెంకన్న, శేఖర్, సందీప్, రాజ్, అయోధ్య, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

నిడమనూరు : అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిడమనూరులో శనివారం మండల ఫొటో గ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జోజి, కోమటి వెంకన్న, నక్క జానయ్య, పున్న శంకర్, ఆకారపు వెంకన్న, ఉదయ్‌రాజు, మమేష్, ప్రసాద్, దయాకర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాగూరే చిత్రపటానికి పూలమాల వేశారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్‌డీ.పాషా, అధ్యక్షులు గంధం సురేష్, ప్రధాన కార్యదర్శి సీత చిరంబాబు, కోశాధికారి బొడిగె శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు బి.రామకృష్ణ, జి.యాదగిరి, వి.దీప్లా, పి.వెంకట్, పి.పరమేశ్, ఆర్.ఆశీర్వాద్, సిహెచ్.రక్షిత్, ఎం.చింటూ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ డే వేడుకలను శనివారం మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గణేశ్, గిరి, శంకర్, శ్రీనివాసులు, నర్సింహా, రాజేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించే డిప్యూటేషన్లు : ఎంఈఓ

మిర్యాలగూడ : ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విషయంలో నిబంధనలను పాటించానని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఆయన మాట్లాడుతూ తాను ఆరు మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పిల్లలు లేని పాఠశాలలను గుర్తించి అక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు వేరే పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపేందుకు సూచించారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో 10మందిలోపు ఉన్న విద్యార్థుల పాఠశాలలను, ఐదు పిల్లలు కన్న తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఆ పాఠశాలల్లో విలీనం చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు లేని పాఠశాలలను గుర్తించేందుకు ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు యుపీఎస్ ఐలాపురం నుంచి తిరుమలగి(సాగర్)కు సర్దుబాటు చేశానని, పిల్లలు లేని యూపీఎస్ రూప్లాతండా పాఠశాల నుంచి చెన్నాయిపాలెంకు గణిత ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేసినట్లు తెలిపారు. కేవలం 6,7 మంది పిల్లలు మాత్రమే ఉన్న బాలెంపల్లి పాఠశాల నుంచి శెట్టిపాలెంకు సర్దుబాటు ఇచ్చినట్లు తెలిపారు. డిప్యూటేషన్‌పై కొందరు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, అవినీతికి పాల్పడినట్లు ప్రచారం చేస్తున్నారని అందులో నిజం లేదన్నారు.

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై సీఎం ప్రకటన చేయాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటన చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు ధీరావత్ మాన్యానాయక్, తెలంగాణ గాయని అరుణ, మురళీయాదవ్‌లు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు సమయంలో మిర్యాలగూడకు తీవ్ర అన్యాయం జరిగిందని, మిర్యాలగూడను జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ గతేడాది కాలం నుంచి ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరంగా ఉందన్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను కలిపి మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేటలో పర్యటనలో భాగంగా జరిగే బహిరంగ సభలో మిర్యాలగూడ జిల్లాపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా ప్రకటన కోసం ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎంతో ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు అభిమాన్, దశరథ, వీరయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న ధీరావత్ మాన్యానాయక్

'ఎమ్మార్పీ'కే ఎరువులను విక్రయించాలి

మాడుగులపల్లి : ఎమ్మార్పీ ధరకే ఎరువులను విక్రయించాలని ఏఓ సైదానాయక్ సూచించారు. మండలంలోని అన్ని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతుల ఆధార్ వివరాలను పీఓఎస్ (పాయింట్ ఆఫ్ స్కేల్)లో నమోదు చేయాలన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇవ్వాలని, బోర్డుపై ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. లైసెన్స్ గడువు ముగిసిన డీలర్లు, వ్యాపారులు పునరుద్ధరించుకోవాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ మందులు, విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దుకాణాల్లో సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.



రైతుల ఆధార్ వివరాల నమోదును వివరిస్తున్న ఏఓ సైదానాయక్

పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలి

చింతపల్లి : పార్టీలకతీతంగా చింతపల్లి మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ కొండూరు భవానిపవన్‌కుమార్ కోరారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా సహకరించాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి దిశగా గ్రామాలను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, ఎంపీడీఓ రాజు, తహసీల్దార్ శంషొద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిల్కమర్రిని గుడిపల్లి మండలంలో కలపొద్దని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న చిల్కమర్రి వాసులు

పెద్దఅడిశర్లపల్లి : చిల్కమర్రి గ్రామపంచాయతీని నూతనంగా ఏర్పాటు చేయన్ను గుడిపల్లి మండలంలో కలపొద్దని శనివారం మండలంలోని చిల్కమర్రి స్టేజీ వద్ద కోదాడ – జడ్చర్ల జాతీయ రహదారిపై ఆ గ్రామస్తులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిల్కమర్రి గ్రామపంచాయతీ నుంచి గుడిపల్లికి సరైన రవాణా సౌకర్యం లేదన్నారు.గుడిపల్లి మండల ఏర్పాటులో భాగంగా గ్రామపంచాయతీ తీర్మానం సైతం ఇవ్వలేదని తెలిపారు. చిల్కమర్రిని పెద్దఅడిశర్లపల్లి మండలంలోనే ఉంచాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామస్తులు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, యాదయ్య, లింగయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని విజయపురిటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం షేక్ షరీఫ్ కుంకుడు చెట్టుతండాకు చెందిన కైక అనే మహిళతో కలిసి పీడీఎస్ బియ్యం వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఇంట్లో సోదాలు చేయగా బియ్యం దొరకడంతో షరీఫ్, కైకలపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. షరీఫ్‌ను ఆధీనంలోకి తీసుకోగా కై క పరారీలో ఉన్నట్లు తెలిపారు.

బిల్లులు లేవు.. పనులు ఎలా చేయాలి !

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆవేదన

గుర్రంపోడు : చేసిన పనులకు బిల్లులు రావడం లేదు... ఖాతాలో జమచేసిన అరకొర నిధులు ట్రాక్టర్ ఈఎంఐ, కరెంటు బిల్లులు, జీతాలకే సరిపోతున్నాయని పలువురు సభ్యులు మండల సభలో ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల సభ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. పెండింగ్ పనులు సర్పంచ్‌లు పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్న అధికారులు బిల్లుల సంగతి మాత్రం పట్టించుకోవడం లేదని జూనూతుల సర్పంచ్ కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. క్రీడా ప్రాంగణాలకు నిధులు మంజూరు చేయడం లేదన్నారు. రుణమాఫీ జాబితా రైతు వేదికల వద్ద ప్రదర్శించాలని నడికూడ సర్పంచ్ ఎండీ సత్తార్ అధికారులను కోరారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరగాల్సి వస్తుందని, కొందరికి మాత్రమే మాఫీ డబ్బులు పడ్డాయన్నారు. కాల్వలకు మరమ్మతులు చేయకపోవడం వల్ల నీరు వదిలినా చివరకు చేరే పరిస్థితి లేదని, ఏఎమ్మార్పీ అధికారులు పంట కాల్వలకు మరమ్మత్తుల చేపట్టాలని కోరారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎంపీపీ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీపాద సుధాకర్, తహసీల్దార్ తఫీక్ అహ్మద్, ఎంఈఓ తరి రాము, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ



నిడమనూరు : వీరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

నిడమనూరు : మండలంలోని నారమ్మగూడెం మాజీ సర్పంచ్ నాగనబోయిన వీరయ్య ఇటీవల మృతిచెందాడు. శనివారం నారమ్మగూడెంలో వీరయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జానారెడ్డి, నాయకులు పరామర్శించారు. అనంతరం వీరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుందూరు జైవీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, గౌని రాజారమేష్ యాదవ్, వల్లభరెడ్డి, రాంరెడ్డి, నర్సిరెడ్డి ఉన్నారు.

సోమోరిగూడెంలో..

ఇటీవల మృతి చెందిన మండలంలోని సోమోరిగూడెం సర్పంచ్ నర్సింగ్ శంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి శనివారం నివాళులర్పించారు. పదిరోజుల కిందట మృతిచెందిన శంకర్ దశదిన ఖర్మకు హాజరై, మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, వెంకట రమణ, జానయ్య, భాస్కరి నారాయణ, కృష్ణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యరత్న సత్యనారాయణకు నివాళి

మాడుగులపల్లి : వైద్యరత్న అవార్డు గ్రహీత కరణం సత్యనారాయణ జయంతిని శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీబీఆర్ఎస్ (తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి టీబీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పుల్లెంల సతీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అరుణ్ పాషా, అరుణ్, మహేష్, శివ, రాకేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మాడుగులపల్లి : వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరవని ఆగామోత్కూర్ ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి కార్తీక్ అన్నారు. మండలంలోని చిరుమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శనివారం ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమ్య, సేవా సమితి సభ్యుడు భూపతి సాయి, పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డి గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. డీటీసీ ఎస్ఐ క్రాంతికుమార్ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు కుంచం హరివర్ధన్, పీఆర్‌టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైదులురావు గౌతమ్, పాల్గొన్నారు.